విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్రమాలపై విచారించాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెన్న వెంకట కొండారెడ్డి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఇన్‌చార్జ్ కమిషనర్ హరికృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ వెన్న వెంకట కొండారెడ్డి వెహికల్ షెడ్డు ఇన్‌చార్జ్‌గా చార్జ్ తీసుకునే సమయానికి 46 డీజిల్ ఆటోలు నడుస్తుండగా వాటిలో 20కి పైగా కండిషన్‌లో లేవని, వాటిని ఆటోనగర్‌కి తరలించి అమ్ముకున్న భాగోతంపై ఫిర్యాదు చేశానన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వ ఏజెంట్‌గా పనిచేస్తూ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న అనేకమంది కార్మికులను అకారణంగా వెహికల్ షెడ్ పని నుంచి తీసివేశారన్నారు. ఆ కార్మికులు పనిలోకి తిరిగి తీసుకోవటానికి డబ్బులు డిమాండ్ చేసిన ఘనుడు కొండారెడ్డి అంటూ కార్మికులు బాధ పడుతున్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నగరపాలక సంస్థకు 2018లో అందిన 28 కాంపాక్టర్ వాహనాలను మినిమం సర్వీసింగ్ చేయించక వాటిని గత ప్రభుత్వం తెచ్చిన అసమర్థ వాహనాలుగా నిరూపించే ప్రయత్నంలో వాహనాల స్టాఫ్‌ను అకారణంగా తీసివేసి స్టాఫ్ లేరనే వంకతో తిరిగి వాహనాలతో మూడు షిఫ్ట్‌లు పనిచేయించి వాటిని రిపేర్లు చేయించక పనికిరాని వాహనాలుగా పక్కన పెట్టి స్క్రాప్‌లా చూపిస్తూ వాటిని అమ్ముకున్నాడన్నారు. ట్రాక్టర్ల రిపేరు కంపెనీ వారితో అధిక బిల్లులపై సంతకం చేయించి అధిక మొత్తంలో కమీషన్ ఇవ్వమని ఆ కంపెనీ ప్రతినిధులపై ఒత్తిడి చేయడం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం 220కి పైగా ఆటోలను తన సొంత నిర్ణయంతో దంపు చేసుకొని వాటిని వాడుకలో ఉంచక 100 ఆటోలపైగా కంపెనీ సప్లై కండిషన్ ప్రకారం వారంటీ రిపేరు చేయించక షెడ్‌లో స్టాఫ్ ఐదుగురిని కేటాయించి రిపేర్లు చేస్తూ నగరపాలక సంస్థకు నష్టం చేకూర్చి సదరు వాహనాలను ఇచ్చిన కైనెటిక్ కంపెనీకి దోచిపెట్టి వారి వద్ద నుంచి క్విడ్ ప్రోకో లాగా లబ్ధి పొందిన ఘనుడు కొండారెడ్డి అన్నారు. ఇటువంటి ఎన్నో సంఘటనలు కొండారెడ్డిపై ఉన్నాయని, వాటిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ కమిషనర్‌ను కోరారు.

రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ గానే ఉందని పేదల బడ్జెట్‌గా లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య విమర్శించారు. ఆదివారం రాత్రి మంగళగిరి పట్టణంలోని నాలుగవ వార్డు సీపీఐ శాఖ సమావేశం దొడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని అన్నారు. అమరావతి రాజధానికి, పోలవరం నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించి ఇస్తానన్న మంత్రి నారా లోకేష్ అలాగే గృహాలు వేసుకొని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వాడవాడలా శత వసంత ఉత్సవాలు పండగలాగా జరపాలని అన్నారు. ఈ సమావేశంలో బాపనపల్లి శంకర్రావు, ముక్కంటి, కోడూరు శివాజీ, తోట సుబ్బారావు, శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ సవరణల వల్ల వక్ఫ్ సంస్థలకు తీవ్ర నష్టం: ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వక్ఫ్ యాక్ట్‌కు బీజేపీ ప్రభుత్వం అనేక సవరణలు చేస్తూ త్వరలో పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టనుందని, దీంతో వక్ఫ్ సంస్థలకు ఎంతో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఆరోపించారు. సోమవారం ఎంహెచ్‌పీఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్లో ఈ బిల్లు చట్ట రూపంలో రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌రెడ్డి అడ్డుకోవాలని కోరారు. దేశంలో ఉన్న వక్ఫ్ సంస్థలను పటిష్టం చేయడానికి.. వాటికున్న భూములను కాపాడటానికి మొదటిసారిగా స్వాతంత్ర్యానంతరం 1954లో వక్ఫ్ చట్టం తీసుకురావడం జరిగిందని, ఈ చట్టం ద్వారా సంస్థ అధీనంలో ఉన్న భూములను కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. అయినప్పటికీ వక్ఫ్ సంస్థలకు ఉన్న వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, దేశంలో అత్యధికంగా 10 లక్షల ఎకరాల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ సంస్థలకు ఎటువంటి అధికారాలు లేకపోవడం వల్ల వాటిని మరింత పటిష్టంగా చేయాలని భావించి 1954 చట్టాన్ని రద్దు చేసి 1995లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ చట్టం వల్ల ఎవరైనా ఆక్రమణదారులు వక్ఫ్ సంస్థలకు ఉన్న భూములను ఆక్రమిస్తే వారిపై గతంలో లాగా ఆర్డీఓను ఆశ్రయించే పద్ధతికి స్వస్తి చెప్పి వారిపై క్రిమినల్ కేసులు పెట్టే విధంగా అధికారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. 1995 చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం వక్ఫ్ బోర్డుకు స్వయం పాతిపత్తి ఇవ్వడం జరిగిందని, ఎవరైనా భూములను ఆక్రమిస్తే వారికి నోటీసులవటం వాటి స్వాధీనం చేసుకునే అధికారాన్ని వక్ఫ్ బోర్డుకి ఇవ్వడం జరిగినట్లు చెప్పారు. ఆక్రమణదారులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వక్ఫ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని వక్ఫ్ చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల..రాజకీయ నాయకుల జోక్యం వల్ల.. దేశంలోని అనేక భూములు అన్యాక్రాంతమయ్యాయని, మన రాష్ట్రంలోనే దాదాపు 30 వేల ఎకరాలు వక్ఫ్ బోర్డుకు చెందిన భూములు ఆక్రమణకు గురైనట్లు ఆవేదన వ్యక్తంచేశారు.

రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రోడ్లకు మహర్దశ మొదలైందని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. స్థానిక కంకరగుంట ఆర్వోబీ నుండి మూడు బొమ్మల సెంటర్ వరకు 700 మీటర్ల హాట్ మిక్స్ బీటీ రోడ్డుకు ఒక కోటి రూపాయలు అంచనాలతో పనులకు ఎమ్మెల్యే మాధవి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రోడ్లను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లామ్ వర్ధన్ రావు, సాధు రాజేష్ ఉమామహేశ్వరి, గంటా మౌళిక, గంటా పెద్దబ్బాయి, సుఖవాసి శ్రీనివాస్ రావు, లామ్ నవమి, సైదా, దళవాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గత పాలనలో విద్యారంగం నిర్వీర్యం: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రభుత్వ విద్యారంగం ముఖ్యంగా ప్రాథమిక విద్య నిర్వీర్యమైందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ మండల స్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 117 ప్రకారం కాకుండా ప్రత్యామ్నాయ మార్గదర్శకాలు రూపొందించి ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులపై పనిభారం పడకుండా రూపొందించాలని కోరారు. గత మూడు నెలలుగా ఉపాధ్యాయులు పదవి విరమణ చేయడం వలన ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. ఖాళీగా ఉన్న 6 వేలకు పైగా స్కూల్ అసిస్టెంట్‌ల భర్తీని నెలవారి పదోన్నతులు ద్వారా చేపట్టాలని కోరారు. తక్షణమే 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. కమిటీ రిపోర్టు ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. పాఠశాల విద్యలో సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలను కొనసాగించాలని కోరారు.

ఇసుక లారీ అతివేగానికి మేక బలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇసుక లారీలు అతివేగానికి మేక బలి అయింది. ఈ సంఘటన సోమవారం తాడేపల్లి ఉండవల్లి గ్రామంలో జరిగింది. సీఎం నివాసం సమీపంలో ఉండవల్లిలో అతివేగంగా ఇసుక లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మేక పిల్ల మృతి చెందింది. అతివేగంగా వస్తున్న లారీలను చూస్తుంటే భయాందోళనకు గురవుతున్నామని ఉండవల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

21న ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, జెడ్9ఎస్ 5జీ విడుదల

విశాలాంధ్ర/గుంటూరు: హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్‌ను 2024 ఆగస్టు 21న విడుదల చేయనుంది. ఐక్యూ 'జెడ్' సిరీస్ ఎప్పుడూ కదిలే యువ మల్టీటాస్కర్‌ల కోసం రూపొందింది. రాబోయే ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ 'ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగాటాస్కర్స్ ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులు పని/అకడమిక్స్, సామాజిక జీవితం, పాఠ్యేతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తున్నారు. ఐక్యూ జెడ్ 9ఎస్ ప్రో 5జీ స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్తో పనిచేస్తుంది. ఆకట్టుకునే 8 ఎలం అన్టు స్కోర్‌ను సాధిస్తుంది. ఇది సెగ్మెంట్ వేగవంతమైన కర్వ్ స్మార్ట్ ఫోన్ ఐక్యూ జెడ్9ఎస్ 5జీ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ద్వారా పనిచేస్తుంది. 7ఎల్%+% యాన్టుయు స్కోరును సాధిస్తుంది. ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీ రెండిరటిలోనూ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సార్, ఓఐఎస్‌తో 4కే వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ ఉన్నాయి. ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీలో అదనంగా 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉంది. ఇది సృజనాత్మక అవకాశాలను విస్తృత దృష్టితో విస్తరించడానికి రూపొందింది. ఈ కెమెరా ఫీచర్లు అసాధారణమైన ఫోటో, వీడియో నాణ్యతను అందిస్తాయి.

రిలయన్స్ డిజిటల్ అతిపెద్ద స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - గుంటూరు : రిలయన్స్ డిజిటల్ తెనాలి స్టోర్‌ను అద్భుతమైన నటి హన్సిక ప్రారంభించారు. ప్రముఖ నటితో మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ఎక్స్ క్లూజివ్ సంతకం చేసిన సరుకులను అందుకునే అవకాశం కూడా లభించిందన్నారు. రిలయన్స్ డిజిటల్ కొత్త స్టోర్లో అద్భుతమైన ఎర్లీ బర్డ్ ఆఫర్లతో ప్రముఖ బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తోందన్నారు. రిలయన్స్ డిజిటల్ 500కు పైగా అంతర్జాతీయ, జాతీయ బ్రాండ్లకు చెందిన 2,000కు పైగా ఉత్పత్తులను అందిస్తోందన్నారు. వీటిలో తాజా స్మార్ట్ఫోన్లు, స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, హోమ్ థియేటర్లు, డిజిటల్ కెమెరాలు, ల్యాప్‌టాప్లు, యాక్సెసరీస్ మరియు ఇతర చిన్న ఎలక్ట్రానిక్స్ వస్తువులతో సహా వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపకరణాల పూర్తి శ్రేణి ఉందనీ వివారించారు. రిలయన్స్ డిజిటల్ ప్రతి కస్టమర్ వారి జీవనశైలికి తగిన ఖచ్చితమైన సాంకేతికతను కనుగొనడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది.

కారు ఢీ.. మహిళ మృతి

విశాలాంధ్ర-తాడికొండ : కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తాడికొండ పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని పాములపాడు గ్రామానికి చెందిన కార్యంశెట్టి సామ్రాజ్యం(55) అనే మహిళ తన కుమారుడు సాంబశివరావు, కోడలు స్వాతితో కలిసి ద్విచక్ర వాహనంపై సోమవారం గుంటూరు బయలుదేరారు. సామ్రాజ్యం కొంతకాలంగా అనారోగ్యంగా ఉండటంతో హాస్పటల్లో వైద్యం చేయించుకునేందుకు వెళ్లుతున్నారు. లాం చలపతి కళాశాల దాటిన తర్వాత వెనకవైపు నుంచి వేగంగా వస్తున్న గుర్తుతెలియని కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో సామ్రాజ్యం తలకు బలమైన గాయమైంది. కుమారుడు, కోడలుకు స్వల్ప గాయాలయ్యాయి. ఆటోలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సామ్రాజ్యం మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక 28వ వార్డు పిల్లులపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆరోగ్య కార్యకర్త శివకుమారీ, అంగన్‌వాడీ కార్యకర్త నాగలక్ష్మి బాలింతలకు తల్లి పాలు శిశువులకు ఇవ్వవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సంగడిగుంట లాంచెస్టర్ రోడ్డులో గుంటూరు నగరపాలక సంస్థ ఏసీపీ అజయ్ కుమార్ వారి సిబ్బందితో కలిసి ఓ చిరు వ్యాపారి దుకాణాన్ని ధ్వంసం చేయడమే కాకుండా ఆ బాధితుడుని 15 రోజులు జైల్లో పెట్టిస్తానంటూ బెదిరించడం పట్ల ఎన్ఎస్‌యూఐ, వీధి చిరువ్యాపారుల, చేతివృత్తుల సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ అజయ్‌కుమార్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితుడితో కలిసి బైఠాయించి నిరసన తెలియజేశారు. తక్షణమే కమిషనర్ హరికృష్ణ స్పందించి ఏసీపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, బాధితుడు షారుక్, జాతీయ వీధి చిరువ్యాపారుల, చేతివృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరత్నం, నరసింహ రావు, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఏసు రాజు, అసిఫ్, మీరావాలి, సద్దాం, మదన్, సల్మాన్ ఖాన్, షాహిళ్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు ఉన్నతి స్కిల్స్ సెంటర్ వారు నిర్వహిస్తున్న ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్ క్లాసులు స్థానిక పీఏఎస్ కళాశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా డిగ్రీ, ఎంసీఏ సెకండియర్, థర్డ్ ఇయర్ విద్యార్థులకు ఓరల్ కమ్యూనికేషన్, పబ్లిక్ స్పీకింగ్, ఈ న్యూస్ పేపర్ రీడింగ్, వరల్డ్ బేస్డ్ లెర్నింగ్, విజువల్ కాంప్రహెన్షన్, లైఫ్ స్కిల్స్, ఈ లెర్నింగ్ కోర్సులలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రాఘవయ్య తెలిపారు. విద్యార్థులు తమ డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఈ స్కిల్స్ ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ట్రైనర్స్ గోవిందు, గాయత్రిలు ట్రైనింగ్ క్లాసులకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంప్లాయెబిలిటీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు పీఏఎస్ కళాశాలను ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నాన్ టెక్నికల్ ఆఫీసర్ వనజ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫీసర్ ప్రణయ్‌లకు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, కరస్పాండెంట్ లావు రత్తయ్య, కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

శిశువుకు ముర్రుపాలు అమృతంతో సమానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జీజీహెచ్‌లోని తల్లీపిల్లల వార్డులో ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థినులు తల్లిపాల ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లి పాలను అందించేందుకు నేడు మహిళలు వెనుకడుగు వేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. తల్లి ముర్రుపాల ద్వారా శిశువు అమృతాన్ని పొందుతారని, దీంతో శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల ఆవశ్యకత గురించి మహిళల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థినులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. నర్సింగ్ సూపరింటెండెంట్ గంగమ్మ, నర్సింగ్ కళాశాల పద్మజ పాల్గొన్నారు.

కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు 182 అర్జీలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజల నుంచి అందే ఫిర్యాదులను గడువు లోగా పరిష్కారం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.గంగరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.గంగ రాజు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి శిరీష వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 182 అర్జీలను స్వీకరించారు.

హోదా కోసం చంద్రబాబు కేంద్రాన్ని డిమాండ్ చేయాలి: మేడా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కేజీ బేసిన్ సంపదపై చంద్రబాబు సర్కార్ మోడీ ప్రభుత్వాన్ని నిలదీ యాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు ప్రస్తావం లేకుండానే ఇచ్చిన హామీలకు రిక్త హస్తాలు చూపిస్తున్నారని, ఎప్పుడూ అప్పులు పుట్టించాలి.. పాల నను మామా అనిపించుకోవాలి అన్నట్టుగా అసెంబ్లీని నడపడం అవమానకరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కనీస వసతులు మౌలిక సదుపాయాలు ఊసే లేకపోవడం దుర్మార్గమని దుయ్యబ ట్టారు. రాష్ట్రంలో నకిలీ నిత్యావసర సరుకులు విస్తృతంగా ప్రభలుతున్నాయని, ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మెరుగైన పారిశుద్ధ్యం, శుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం కొరత విపరీతంగా రాష్ట్ర ప్రజలను పట్టి పీడిస్తుందని, ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికి అనంతరం ఒట్టి మాటలతో రాజకీయ కాలక్షేపం చేయటం ప్రజల దురదృష్టకరమన్నారు. మోదీ సర్కారు అత్యంత బలహీనంగా ఉన్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా.. విభజన హామీలు.. ఇతర బకాయిలను ముక్కు పిండి రాబట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అడ్మిన్ ఏఎస్పీ రమణమూర్తి, సెబ్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు, సీసీఎస్ డీఎస్పీ శివాజి రాజు, దిశ డీఎస్పీ సుబ్బారావు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించిన పోలీసు అధికారులు వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రకటన

మా క్లయింట్లు అయిన 1. అన్నే విజయలక్ష్మి, భర్త. భోగ మల్లేశ్వరరావు, విజయవాడ 2. వెల్లంకి శ్రీదేవి, భర్త. వెల్లంకి రమేష్, నివాసం: గ్రేటర్ నోయిడా గార్ల నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... మా మొదటి క్లయింటు తండ్రిగారు మరియు రెండో క్లయింటు తాతగారు అయిన తుమ్మల శివరామ కృష్ణయ్య గారికి, ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు ది.09-10-1962న రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.1945/1962 రీత్యా చినవడ్లపూడి గ్రామం తాలుకా ఆర్.ఎస్.నెం.18ఏరు దాఖలా య.4.40ట్లలో య.0.52ట్లు, ఆర్.ఎస్.నెం.18బిరు య.9.48 ట్లలో య.1.47 1/2ట్లు వెరశి య.1.99 1/2ట్లలో దక్షిణం వైపు య.1.00ట్లు భూమికి గవర్నమెంట్ పాస్‌బుక్ నెం.59729ను పొంది సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్తికి హద్దులు: తూర్పు: కోగంటి రంగమ్మ గారి భూమి, దక్షిణం: కోగంటి లక్ష్మీనారాయణ గారి భూమి, పడమర: యాళ్ళ అప్పారావు, జొన్నల గడ్డ రాజారావు వగైరాల భూమి, ఉత్తరం: నెప్పల్లి నరసింహారావు గారి భూమి మరియు తుమ్మల దుర్గా ప్రసాద్ గారి భూమి. మరియు వారి తాలూకు ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు ది.31-01-1967న రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.76/1967 రీత్యా గండిమెడ గ్రామం తాలుకా ఆర్.ఎస్.నెం.124బి రు దాఖలా య.2.08 1/2ట్లలో య.1.00ట్లు భూమికి హద్దులు: తూర్పు: కొంగర సుబ్బారావు గారి భూమి, దక్షిణం: తుమ్మల సరోజినిదేవి వగైరాల భూమి, పడమర: పాటిబండ్ల రామమోహనరావు గారి భూమి, ఉత్తరం: తుమ్మల దుర్గా ప్రసాద్ భూమి. గవర్నమెంట్ పాస్‌బుక్ నెం.166618 పొంది సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నారు. తుమ్మల శివరామకృష్ణయ్య తాలూకు ఆస్తుల గురించి ఏప్రిల్ 3వ తేదీ 2014న వీలునామా వ్రాయించి, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం. 63/బి3/2014గా రిజిస్టర్ చేయించిన తదుపరి ది.22-04-2024న మరణించినారు. సదరు వీలునామా ప్రకారం పైన తెలిపిన మొదటి ఐటమ్‌ను అన్నే విజయలక్ష్మి గారికి, 2వ ఐటమ్‌ను వెల్లంకి శ్రీదేవి గారికి సంక్రమించినది. మా క్లయింట్లు అయిన 1. అన్నే విజయలక్ష్మి, భర్త. భోగ మల్లేశ్వరరావు, విజయవాడ, 2. వెల్లంకి శ్రీదేవి, భర్త. వెల్లంకి రమేష్, నివాసం: గ్రేటర్ నోయిడా గార్లు పైన తెలిపిన 1, 2 ఐటమ్‌ల వ్యవసాయ భూమి ఆస్తులను రెవెన్యూ రికార్డులో నమోదు చేసి ఎలక్ట్రోనిక్ పాస్‌బుక్ / మ్యూటేషన్ మరియు టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్‌బుక్‌లు మంజూరు చేయుటకు మంగళగిరి మండలం తహసీల్దార్ వారికి దరఖాస్తు చేసుకోబోవుచున్నారు. కావున ఈ విషయముపై ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల ఈ క్రింద చిరునామాలో వున్న మాకు గానీ లేక 1వ ఐటమ్‌కు సంబంధించిన అభ్యంతరములు మంగళగిరి మండల తహసీల్దార్ గారికి గానీ, 2వ ఐటమ్‌కు సంబంధించిన అభ్యంతరములు తాడేపల్లి తహసీల్దార్ గారికి గానీ తమ అభ్యంతరములు 15 రోజులలోపు లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు.

చుక్కపల్లి భానుప్రసాద్, చుక్కపల్లి శ్రీదేవి
అడ్వకేట్స్
గుణదల, విజయవాడ. సెల్: 9391451446

మంగళగిరి ది. 03-08-2024

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, గుంటూరు, లక్ష్మీపురం, 3వ లైన్, డోర్ నెం.3-89-5/A నివాసి అయిన అనుమోలు బాబా వర్ధన్ రావు గారి కుమార్తె అనుమోలు శ్రీ సాయి అమృత వయస్సు 31 సం॥లు, గారి ద్వార సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన అనుమోలు శ్రీ సాయి అమృత గారికి వారి నాయనమ్మ అనగా నా తండ్రి గారి తల్లి గారు అయిన గుంటూరు నివాసి లేటు అనుమోలు కృష్ణవర్ధనరావు గారి భార్య అనుమోలు శాంతాదేవి గారు ది.28-12-2020 తేదీన వీలునామా వ్రాసినారు మరియు డాక్యుమెంట్ ద్వారా కూడా స్థిరాస్తులను వ్రాసినారు, వాటి యొక్క పాస్ బుక్ నెంబర్స్ పట్టా నెం.1884 మరియు డాక్యుమెంట్ నెం.BOOK-III 435/2020 ద్వారా సంక్రమించి యున్నది.నా క్లయింట్ అయిన అనుమోలు శ్రీ సాయి అమృత గారికి వారి నాయనమ్మ గారు వ్రాసి యిచ్చిన ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామంలో సర్వే నెం: 232/2 య.3.02 సెంట్స్, మొత్తం వెరసి: య.3.02 సెంట్స్.అయితే ఇటీవల నా క్లయింట్ యొక్క నాయనమ్మ అనుమోలు శాంతాదేవి గారు ది.11-04-2024న డోర్.నెం.5-92-38/18, 1వ లైన్, దేవాపురం, గుంటూరు నందు చనిపోయినారు. నా క్లయింట్స్ సదరు ఆస్తిని వెబ్ ల్యాండ్ అడంగల్ నందు నమోదు చేయించుటకు గాను శ్రీయుత తాడేపల్లి మండల తహసీల్దారు వారికి అర్జీ దాఖలు పరిచినారు. సదరు అప్లికేషను నెం.FPLM 71110016856 ఈషెడ్యూలు ఆస్తిపై వెబ్ ల్యాండ్ అడంగల్ నమోదు విషయమై ఎవరికైనా అభ్యంతర ములు ఉన్నచో నేటినుండి 7రోజులలోపు తగు ఆధారాలతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రస్‌కు రిజిస్టర్ పోస్టు, తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. లేని యెడల సదరు ఆస్తిని వెబ్ ల్యాండ్ అడంగల్ నందు నమోదు విషయమై అభ్యంతరములు ఎవరికిని లేవని తీర్మానించబడును. గడువు అనంతరం వచ్చే అభ్యంతరములు, వగైరాలు నా క్లయింట్స్ గానీ, సదరు ఆస్తిని గానీ బైండ్‌చేయజాలవు.

బుల్లా చందు, బుల్లా రమేష్ బాబు, అడ్వకేట్ & నోటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి, గుంటూరు జిల్లా, సెల్ : 9394076578

Jocil Limited (A Subsidiary of The Andhra Sugars Limited)
CIN : L28990AP1978PLC002260
Factory & Registered Office : DOKIPARRU, GUNTUR - 522 438, A.P.
Ph: 98481 39135 • Email : jocil@jocil.net • Web : www.jocil.in

Jocil

STATEMENT OF STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30-06-2024

(₹ in lakhs)

Sl. No.	Particulars	Quarter Ended			Audited for Year Ended
		30-06-2024 Unaudited	31-03-2024 Audited	30-06-2023 Unaudited	31-03-2024
1.	Total Income from Operations	23846.87	18341.51	18103.95	75715.69
2.	Net Profit for the period (before Tax, Exceptional and /or Extraordinary items)	273.77	260.12	179.23	264.65
3.	Net Profit for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	273.77	260.12	179.23	264.65
4.	Net Profit for the period after Tax (after Exceptional and /or Extraodinary items)	204.86	169.34	134.11	172.73
5.	Total Comprehensive Income for the period [Comprising Profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	531.50	387.51	274.80	640.22
6.	Equity Share Capital	888.12	888.12	888.12	888.12
7.	Reserves (excluding Revaluation Reserves)	-	-	-	20169.77
8.	Earnings Per Share of Rs.10 each - Basic and Diluted (Not annualised)	2.31	1.91	1.51	1.94

Notes :
The above is an extract of the detailed format of Quarterly Standalone Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone Financial Results are available on the Stock Exchange Website www.nseindia.com, and on the company's website www.jocil.in.

For and on behalf of the Board of Directors
J. MURALI MOHAN
Managing Director
(DIN:00114341)

Place :Dokiparru
Date : 05-08-2024

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

గుంటూరు పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎస్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి. ఫోన్ : 0863-2356700. తేది : 17-08-2024 సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.

చెరుకుపల్లి: 14241 14281 14502 15472 15505 16109 16132 16136 16145 16146 16147 16159 16160 16165 16176 16177 16186 16187 16196 16212 16215 16216 16236 16241 16261 16275 16276 16281 16290 16313 16322 16334 16342 16345 16346 16350 16352 16367 16399 16401 16418 16419 16435 16451 16462 16470 16478 16487 16507 16564 17173 17263 17264 17478 17492 17507 17509 17553 17566 18208 18302 18392. **చిలకలూరిపేట:** 12235 12272 12450 12456 12460 12466 12468 12492 12494 12499 12501 12502 12507 12510 12545 12571 12572 12599 12610 12618 12631 12653 12674 12682 12727 12730 12733 12757 12768 12778 12785 12814 12836 12843 12849 12851 12858 12872 12884 12904 12912 12916 12919 12923 12925 12930 12934 12936 12938 12939 12950 12961 12962 12984 12987 12991 13007 13767 13879 13884 13895 13909 13953 14015 14019 14020 14076 14110 14170. **గుంటూరు:** 18537 18560 18671 19212 19218 19225 19235 19240 19267 19294 19308 19335 19341 19342 19343 19353 19418 19438 19477 19540 19553 19581 19652 19653 19654 19673 19678 19716 19717 19728 19738 19756 19759 19770 19787 20474 20540 20553 20582 20598 20645 20656 20657 20664 20677 20688 20692 20710 20732 20766 20811 20820 20821 20843 20851 20866 20894 20925 20926 20934 20935 20961 20964 20979 21012 21014 21015 21031 21045 21055 21058 21069 21072 21090 21102 21108 21110 21111 21114 21139 21143 21153 21157 21673 21676 21717 21751 21752 21791 21966. **పిడుగురాళ్ళ:** 11348 11376 11382 11398 11414 11417 11419 11420 11441 11444 11451 11454 11462 11474 11476 11480 11482 11483 11490 11491 11498 11506 11516 11526 11527 11547 11554 11581 11586 11588 11618 11627 11629 11677 11686 11712 11721 11763 11774 11776 11788 11799 11837 11839 11840 12336 12433 12537 12538 12568 12660 12680 12706 12720 12735. **రేపల్లె:** 7084 7085 10930 10996 11036 11050 11108 11113 11149 11157 11165 11166 11170 11200 11204 11206 11210 11212 11213 11216 11219 11220 11224 11226 11277 11280 11319 11364 11371 11409 11432 11434 11452 11495 11498 11510 11511 11532 11539 11544 11545 11585 11597 11621 11623 12369 12519 12531 12540 12561 12562 12617 12630 12631 12633 12640 12671 12672 12677 12681 12685 12701 12707 13190 13242 13247. **సత్తెనపల్లి:** 6243 8984 9047 9050 9053 9054 9055 9062 9072 9079 9088 9090 9091 9092 9093 9109 9114 9115 9140 9153 9188 9194 9208 9222 9230 9248 9254 9255 9259 9263 9271 9273 9274 9278 9280 9321 9324 9325 9326 9329 9713 9715 9731 9751 9757 9777 9845 9848 9867 9876 9889 9892 10156 10157 10159 10160 10213 10216 10232. **తెనాలి:** 2896 2914 2960 2968 3002 3034 3068 9344 9628 10227 10388 10509 10578 10621 10631 10658 10665 10676 10687 10688 10690 10695 10696 10767 10772 10778 10788 10799 10807 10812 10819 10851 10860 10866 10870 11201 11208 11253 11265 11278 11284 11292 11298 11332 11333 11638 11642 11650 11685 11693. **వినుకొండ :** 14432 14476 14791 14833 14868 14873 14900 14912 14962 14966 14971 14976 14979 14982 14992 15009 15010 15011 15017 15019 15024 15028 15034 15053 15059 15060 15065 15076 15082 15095 15116 15122 15125 15132 15134 15154 15158 15168 15192 15197 15199 15220 15227 15254 15255 15273 15333 15334 15355 15381 15426 15433 15474 15481 15503 15505 15510 15540 15562 15565 15566 15573 15602 15622 16673 16678 16719 16740 16795 16824 16836 17025 17066 17068 17080 17962 17999 18189.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయుడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 16-08-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456.

తేది: 06-08-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, బ్యాగులు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ టి.ప్రభాకర్ రావు అధ్యక్షతన సోమవారం కళాశాలలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు జీవీ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన పంపిణీ ఈ ఏడాది నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని కోరగా, వారి సమస్యను లోకేష్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. మరో విద్యార్థిని బొల్లాపల్లి మండలం కనుమల చెరువుకు బస్సును సాయంత్రం పూట ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన జీవీ డిపో మేనేజర్ కోటేశ్వర నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 10,11,12 తేదీల్లో గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సీనియర్స్ సాఫ్ట్ బాల్ స్టేట్ టోర్నమెంట్ గుడ్ షెఫర్డ్ స్కూల్ వినుకొండలో జరగనున్నాయని పాఠశాల డైరెక్టర్ డా.ఇన్నా రెడ్డి తెలిపారు. క్రీడా పోటీలకు సంబంధించి క్రీడా మైదానాన్ని గుడ్ షెఫర్డ్ పాఠశాల డైరెక్టర్ ఇన్నా రెడ్డి, గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, చిరంజీవి, సురేష్, రాధాకృష్ణమూర్తి మైదానాన్ని సందర్శించారు. క్రీడ కార్యక్రమానికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు గురించి చర్చించారు. రాష్ట్రంలో 13 జిల్లాల పురుషులు, మహిళ జట్లు ఆడతారని తెలిపారు. రేలా పోటీలకు సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఇన్నారెడ్డి తెలిపారు.

జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామ సభ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. జలజీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ టి.రంగారావు మాట్లాడుతూ సురక్షితమైన మంచినీటిని అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యమని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ద్వారా సురక్షిత మైన 55లీటర్ల మంచి నీరు అందిస్తారని అన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంరక్షణ కేంద్రాలకు ఉచితంగా మంచి నీటిని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.జయమ్మ, ఉప సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, జలజీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ తేజ్ సంగీత్, స్వచ్ఛ భారత్ జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్, మండల కో-ఆర్డినేటర్ మేడికొండ సుబ్బారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా, డయేరియా, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. జలజీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ జయ సంగీత్ మాట్లాడుతూ భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు, సీజనల్ వ్యాధులు రావని అన్నారు. హెల్త్ సూపర్ వైజర్ రామయ్య అతిసార వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, స్వచ్ఛ భారత్ హెచ్ ఆర్డి కన్సల్టెంట్ రమేష్, ఇన్ ఛార్జ్ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఎం.ఆర్.సి సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనిఫామ్, పుస్తకాలు అందజేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి : శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం, వేద ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు ఉచితంగా సమ దుస్తులు, నోటు, పాఠ్య పుస్తకాలు అందచేశారు. సోమవారం ఆశ్రమంలో మఠాధిపతి చింతాడ లలితాంబ మాతాజీ విద్యార్థులకు రెండు జతల దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా మతాజీ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆశ్రమ ట్రస్ట్ ద్వారా ఉచిత ప్రవేశాలు కల్పించామన్నారు. సొసైటీ కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ విద్యార్థులు ఆశ్రమం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ ఎస్.అరుణ, పి.అనూష, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన హిందూ ఫార్మసీ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రధాని మోడీ ప్రతిపాదించిన 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక సంపత్ నగర్‌లోని శ్రీ రామ నామ క్షేత్రంలో హిందూ ఫార్మశి కళాశాల జాతీయ సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్)విద్యార్థులు మొక్కలు నాటినట్లు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధు సూధనరావు పేర్కొన్నారు. మామిడి, తులసి, మారేడు, దానిమ్మ లాంటి మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, ఫార్మకాగ్నసి విభాగాధిపతి డాక్టర్ ఎం.రామయ్య, శ్రీ రామనామ క్షేత్ర నిర్వాహకులు, సహచరులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సుభానికి అక్షయ సంస్కృతిక సేవా సమితి సత్కారం

విశాలాంధ్ర-దుగ్గిరాల : రచయిత, కార్టూనిస్ట్, సాహిత్య కళాపోషకులు షేక్ సుభానిని అక్షయ సంస్కృతిక సేవా సమితి అధ్యక్షురాలు ఉన్నం మేరిసుజాత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ అంతర్జాతీయ ఐఎస్ఓ గుర్తింపు పొందిన పద్మభూషన్ గుర్రం జాషువా కళాపరిషత్ వార్షికోత్సవాన్ని పురస్కారించుకొని 2024 సేవారత్న పురస్కారం సుభానికు బహూకరించడం పట్ల అభినందనలు తెలిపి సత్కరించామన్నారు. సేవారత్న పురస్కార గ్రహీత సుభాని మాట్లాడుతూ రచయితగా తన సాహిత్యరంగ ప్రారంభరోజుల్లోనే 1991వ సంవత్సరంలో బాపట్లలో జరిగిన ఉగాది కథల పోటీల్లో తాను రాసిన కథకు తృతీయ బహుమతి వచ్చిందని మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడి వెంకటేశ్వర్లు చేతులమీదుగా బహుమతి అందుకోవడం జరిగిందని తెలిపారు. 1990వ దశకంలో రచయితగా, కార్టూనిస్ట్‌గా క్రియాశీలకంగా వ్యవహరించానన్నారు. పలు ప్రముఖ వారపత్రికలలో తన రచనలు, కార్టూన్లు బహుమతులు పొంది ప్రచురింపబడ్డాయన్నారు. ఇంటర్‌నెట్ యుగం వచ్చిన తర్వాత రచన, కార్టూనిస్ట్ రంగానికి విరామం ఇచ్చి, రాజకీయ, సాహిత్య కళారంగంలో సేవలను కొనసాగిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ శతవసంతాల వేడుకలకు
పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి: ముప్పాళ్ల

విశాలాంధ్ర-నరసరావుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శత వసంతాల వేడుకలు ఏడాది డిసెంబర్ నుంచి ప్రారంభమవుతున్నాయని, ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ప్రజా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు పిలుపు నిచ్చారు. పట్టణంలోని పట్టణంలోని షాదిఖా నాలో సోమవారం జరిగిన పల్నాడు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో ముప్పాళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ముప్పాళ్ళ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామానికి ముందు 1925 డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, వచ్చే ఏడాదికి పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పెద్దఎత్తున వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు ప్రజలతో కలిసి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం మండల, గ్రామస్థాయి శాఖలు నెలవారి సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని అన్నారు. పల్నాడు జిల్లాలో గత రెండేళ్లుగా సాగునీరు అందక రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించారని, ఈ ఏడాది కృష్ణానది ఎగువ పరివాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురవడంతో నాగార్జునసాగర్ డ్యాంకు పుష్కలంగా వరద చేరుతుందని, రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్నారని, అయితే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన వరి వంగడాలను సరఫరా చేయలేకపోతుందని అన్నారు. దీంతో రైతులు విత్తనాల షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారని, వెంటనే ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వరి వంగడాలు అందజేయాలన్నారు. పల్నాడు జిల్లాలో గత ఐదేళ్లలో రోడ్ల మరమ్మతులు జరగపోటంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, ద్విచక్ర వాహనాలు సైతం ప్రయాణం చేయలేని స్థితిలో రోడ్లు ఉన్నాయని, నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్న ఆర్ అండ్ బీ అధికారులు కనీసం రోడ్లకు మరమ్మతులు చేపట్లేదని, దీంతో పలువురు వాహనదారులు ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లాల సరిహద్దులో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రం అమరావతికి సమీపంలో ఉన్న పెదకూరపాడు రైల్వే స్టేషన్‌లో రైల్వే స్టాప్ పునరుద్ధరించాలని ముప్పాళ్ళ కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శులు పాల్గొన్నారు.

మేజర్ కాలువ పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: వీరాపురం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మేజర్ కాలువను పరిశీలించారు. కాలువలో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి కాలువను మరమ్మతు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నాగార్జున సాగర్ నుండి నీటిని విడుదల చేసిన తర్వాత నీరు కలుషితం కాకుండా మంచినీటికి, సాగుకి అనుకూలంగా వుండాలని పలు సూచనలు చేశారు. అనంతరం ఇటీవల గ్రామంలోని ప్రత్తి పంట పొలాలకు కొత్తగా సోకిన వైరస్‌తో దెబ్బతిన్న ప్రత్తి పంట పొలాలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారులు, వీరాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని హెచ్‌ఎం షేక్ మాబుసుబాని అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులను సోమవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

రోడ్డు మీద మొసలి హల్చల్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: జానపాడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఎదురు రోడ్డు మీదకు ఆదివారం రాత్రి మొసలిరావటంతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రజలు రావడంతో రోడ్డు ప్రక్కనున్న కాలువలోకి మొసలి వెళ్ళిందని స్థానికులు తెలిపారు. పాఠశాల ప్రక్కనే చెరువు ఉండటంతో రాత్రి సమయంలో రోడ్డుమీద మొసలి సంచారం చేస్తున్నట్లు తెలిసింది. ఎప్పుడు రద్దీగా ఉంటే పిడుగురాళ్ల-కారంపూడి రోడ్డు మీద రాత్రి సమయం కావటం, ట్రాఫిక్ లేకపోవటం మూలంగా మొసలికి ఏ ప్రమాదం సంభవించలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చెరువులో ఉన్న రెండు మొసళ్ళను పట్టుకొని మొసళ్ళ సంరక్షణ కేంద్రంలో వదిలివేయాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజా ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమారాణి, పులిచింతల ప్రత్యేక కలెక్టర్ నారద ముని, డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమారాణి, మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో 85 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 8వ తేదీన జరగనున్న ఎస్ఎంసీ ఎన్నికలను ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత లేకుండా హెచ్ఎంలు నిర్వహించాలని ఎంఈఓ-2 పుసులూరి లలిత కుమారి అన్నారు. మండలంలోని తుమ్మలకుంట మండల పరిషత్ పాఠశాలను ఎంఈఓ-2 సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న బోజన పథకం అమలు తీరును, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, హాజరు పట్టికను తదితర రికార్డులను, మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఎస్ఎంసి ఎన్నికలపై హెచ్ఎంకి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థం కావడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని అర్థమయ్యే విధంగా సరళమైన భాషలో బోధించాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం బిళ్ళ రాజా, రమేష్ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : రైతులు తమకున్న పొలంలో కొంతమేర ప్రకృతి వ్యవసాయం చేయాలని, దీని వల్ల వాతావరణం, నేల, నీరు కలుషితం కాకుండా ఉంటాయని జిల్లా వనరుల కేంద్రం డిడిఏ శివకుమారి అన్నారు. మండలంలోని వేల్పూరు రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులకు పంట దిగుబడులపై ధృవీకరణ పత్రం అందజేస్తామని, దీని వల్ల పంటకు గిట్టు బాటు ధర లిబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పారా హైమావతి, ఇన్చార్జి సర్పంచ్ బీర్నిడి రత్న లత ఎంపిటిసి లింగాపూర్ణమ్మ శ్రీనివాసరావు, ఎఓ ప్రవీణ్, ఎంపిఓ రామినేని రామారావు, ఏఈఓ పోరేటి అశోక, వివిఎలు హరి, అనూష, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లపై తీర్పును పున:సమీక్షించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈ నెల 1వ తేదిన ఎస్సీ రిజర్వేషన్‌కు సంబంధించి వెలువరించిన అస్పష్టమైన తీర్పును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జాతీయ దళిత విద్యార్థి సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, రత్నసాగర్, గణేష్‌లు తీవ్రంగా ఖండించారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను గురించి చర్చించేందుకు ఎన్‌డీఎస్ఎఫ్ విద్యార్థి, పరిశోధక, అతిథి అధ్యాపక బృందాలు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథి అధ్యాపకులు మాట్లాడుతూ రిజర్వేషన్ విధానం వలన ఎస్సీలు లబ్ధి పొందడం అనేది కేవలం ఊహాజనితమేనని, వాస్తవానికి ఎస్సీలను ఉప కులాలుగా వర్గీకరించి రిజర్వేషన్ ఫలాలను అందించడం వలన సరైన ప్రాతినిధ్యం పొందని వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్‌డీఎస్ఎఫ్ అధ్యక్షుడు రత్నసాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 341, 342 అధికరణలను అనుసరించి తీర్పు ఇవ్వాల్సిన న్యాయస్థానం వాటిని పరిగణలోకి తీసుకోకుండా, తీర్పుని ఇవ్వటం కచ్చితంగా రాజ్యాంగ విఘాతమేనని అన్నారు. కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ మనువాద భావజాల పాలనలో ఈ దేశం మూలవాసులుగా ఉన్న దళితులను ఒక పథకం ప్రకారం విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా వివిధ రకాలుగా వర్గీకరించి తిరిగి వారిని బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం చేపట్టాయని మండిపడ్డారు. ఈ తీర్పు మీద అన్ని విశ్వవిద్యాలయాల్లోని దళిత సంఘాలతో, దళిత విద్యార్థులను చైతన్యం చేసి తమ నిరసనను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికార ప్రభుత్వాలు ఈ విషయంలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. ఈ విషయం మీద సరైన న్యాయం జరిగే వరకూ ఎన్‌డీఎస్ఎఫ్ ఉద్యమిస్తూనే ఉంటుందని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ రత్న కిషోర్, స్కాలర్స్ హర్షవర్ధన్, పవనమూర్తి, శ్రావణ్ పాల్గొన్నారు.

జనరల్ బాడీ సమావేశానికి తరలిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సీపీఐ పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ షాదీఖానాలో సోమవారం నిర్వహించారు. చిలకలూరిపేట నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నరసరావుపేట జనరల్ బాడీ సమావేశానికి సీపీఐ ప్రజాసంఘాల నాయకులు తరలివెళ్లారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక వేడుకలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఏఐఎస్ఎఫ్ పోరాటపటిమను, స్వాతంత్ర్య స్ఫూర్తిని తెలియజేసేందుకు, నాటి సంఘటనలు, వ్యక్తులను స్మరించుకొనేందుకు వివిధ వేడుకలు దోహదపడతాయని ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయి పాఠశాల విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక వేడుకలు సంబంధిత తేదీలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమములో ప్రతి ఒక్క స్కూల్ నుండి విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

డంపింగ్ యార్డు వినియోగించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: లగడపాడు గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నా అధికారుల అలసత్వం వలన ప్రతీ రోజూ సేకరించిన ఘన వ్యర్థాలు గ్రామానికి అతి దగ్గరలోనే వేసి తగలబెట్టడం వలన గ్రామంలోకి పొగ ప్రవాహంలా కొనసాగుతుంది. పొగ కాలుష్యం కారణంగా సమీప ఇళ్లల్లో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. అతి సమీపంలోనే ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ పాఠశాల కూడా ఉన్నది. భరించ లేని పొగ వాసన, దుర్గంధం వలన ఊపి రితిత్తుల వ్యాధులు వస్తాయని ప్రజలు, పాఠశాల పిల్లలు భయాందళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ప్రభుత్వం మారిన అధికారుల తీరు ఏమాత్రం మారలేదని ప్రజలు అంటున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-మాచర్ల: తండ్రి మందలించాడని ఇంజనీరింగ్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలోని రింగ్ రోడ్డు ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పట్టణ సీఐ బ్రహ్మయ్య కథనం ప్రకారం కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం అవకతాడు గ్రామానికి చెందిన జక్కి రేణుక ఎల్లమ్మ(19) పట్టణ పరిధిలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అయితే పట్టణంలోని అదే కళాశాలకు చెందిన ఒక విద్యార్థి రేణుక ఎల్లమ్మ తండ్రి జక్కి గౌరప్పకు ఎల్లమ్మ సెల్ నెంబర్ కావాలంటూ కాల్ చేసినట్లు సమాచారం. విషయంపై స్పందించిన గౌరప్ప ఎల్లమ్మకు ఫోన్ చేసి మగ విద్యార్థులతో స్నేహం ఎందుకని మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ఎల్లమ్మ రింగ్ రోడ్డు సెంటర్ ఆంధ్ర బ్యాంకు పైన ఉన్న వసతి గృహంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఎల్లమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని మరణం బాధాకరమని ఏవైనా సమస్యలు ఉంటే కళాశాల యాజమాన్యం దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని, ఇలా ప్రాణాలు తీసుకుంటే ఎలా అంటూ ఆవేదన చెందారు.

అవయవ దానం మహత్తర ఆశయం: ఇందుశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవయవ దానం మహత్తర ఆశయం అని, దానం చేయడం ద్వారా ఎంతో మందికి ప్రాణదానం చేసి నూతన జీవితాన్ని ప్రసాదించవచ్చని ఆరోగ్య ప్రచారకులు, సంస్థ సీనియర్ సభ్యులు, ప్రముఖ యోగాచార్యులు అచ్యుత్ ఇందుశేఖర్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'అవయవ దానం'పై విస్తృత ప్రచారం నిర్వహిద్దాం' అంటూ సంస్థ సభ్యుల ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందుశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతోనే ఎదురు చూడని ప్రమాదాలతోనే చనిపోయిన వారి మొత్తం శరీరాన్ని లేదా మొత్తం అవయవాలను దానం చేయవచ్చని, ఇటువంటి పరిస్థితి ఉన్న వారికి అవయవ మార్పిడి పునర్జన్మను ఇస్తుందని తెలిపారు. అవయవదాన ప్రచారకులు భావన్నారాయణ మాట్లాడుతూ అవయవదానం ద్వారా చనిపోయినా జీవించవచ్చనే అభిప్రాయాన్ని ప్రజల్లో నాటుకునేలా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవయవదాన ఒప్పంద పత్రాలను అవగాహన సంస్థ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని ఈ సభలో నిర్ణయించారు. కొండా శివరామిరెడ్డి, సింగరయ్య, సదాశివం, జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పరిరక్షణ యువజన విద్యార్థి జేఏసీ ర్యాలీ కేసు కొట్టివేత

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అమరావతి రాజధానికి మద్దతుగా యువజన విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో జనవరి 2020లో గుంటూరు నగరంలోని బిఆర్ స్టేడియం నుండి హిందూ కళాశాల వరకు విద్యార్థిని విద్యార్థులతో 'ఒకటే రాష్ట్రం-ఒకటే రాజధాని' నినాదంతో తలపెట్టిన భారీ ర్యాలీకి సంబంధించి జనవరి 9, 2020న పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ కేసును న్యాయవాది చిలుకూరి నరేంద్ర బాబు వాదించగా న్యాయమూర్తి ముందు విచారించగా సరైన సాక్షాధారాలు లేనందున గుంటూరు జిల్లా కోర్టులోని న్యాయస్థానంలో 6వ కోర్టు న్యాయమూర్తి సుదీర్ఘ విచారణ అనంతరం మూడున్నర సంవత్సరాల తరువాత కేసును కొట్టి వేస్తున్నట్లు తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఏ1గా మహంకాళి వెంకట సుబ్బారావు, ఏ2గా బట్టగిరి వెంకటేశ్వర రెడ్డి, ఏ3గా రావిపాటి సాయి కృష్ణ, ఏ4గా మన్నెం శివనాగ మల్లేశ్వరావు,ఏ5 గా పిడికిటి మల్లికార్జునరావు , ఏ6గా సతీష్, ఏ7గా ప్రతాప్ లు ముద్దాయిలుగా చేర్చారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ న్యాయం గెలిచిందని అక్రమ కేసులు నిలపడవని మరోసారి రుజువయ్యి న్యాయ వ్యవస్థమీద గౌరవం పెంచేవిధంగా విధంగా తీర్పు రావడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు.

నిర్దేశిత సమయంలో ఇంటింటి చెత్త సేకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలో ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు నిర్దేశిత సమయంలో చేయాలని నగర కమిషనర్(ఎఫ్ఏసీ) ఎస్.హరికృష్ణ ఆదేశించారు. అమరావతి రోడ్, గోరంట్ల, బృందావన్ గార్డెన్స్, కొరెటెపాడు, లక్ష్మీపురం, బ్రాడిపేట, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో సోమవారం కమిషనర్ పర్యటించారు. పారిశుధ్య పనులను, కార్మికులు, కార్యదర్శుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికులు ప్రతి రోజు ఒకే సమయానికి చెత్త సేకరణ చేయాలని, ప్రజలకు కూడా సదరు సమయంపై అవగాహన కల్గించడం ద్వారా వారు రోడ్ల మీద, కాల్వల్లో వేయకుండా ఉంటారన్నారు. అలాగే శానిటేషన్ కార్యదర్శులు తప్పనిసరిగా ఉదయం నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకావాలన్నారు. కమర్షియల్ సంస్థలు ప్రజారోగ్య కార్మికులు రోడ్లు శుభ్రం చేసిన అనంతరం షాప్‌లు శుభ్రం చేసుకొని, వ్యర్థాలను రోడ్ల మీద వేస్తున్నారని, వారికి తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని తెలియచేయాలన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : గుంటూరు మంగళగిరిలలో న్యాయవాదులపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ సోమవారం పిడుగురాళ్ల న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. గుంటూరు న్యాయవాది బి.నాగరాజు, మంగళగిరి న్యాయవాది జి.గవాస్కర్‌పై పోలీసులు తప్పుడు కేసులు పెట్టారన్నారు. న్యాయవాదులపై అక్రమ కేసులు రిజిస్టర్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.కుమారస్వామి, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, దారా చెన్నయ్య, ఏ.రూత్ బనియన్, ఉడత కోటేశ్వరరావు, భత్తుల దాసు, వి.సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు, జి.రమేష్, నవ్య, మౌలాలి, పిచ్చయ్య, సాగర్, లోకేశ్వరి, కోటేశ్వరరావు, అయాజ్ అహ్మద్, మణి, ఈషా రాజశేఖర్, ప్రశాంత్ నాయక్ తదితర న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్డ్స్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మాచర్ల : దళిత విద్యార్థుల అభివృద్ధికి బాలబాట కార్యక్రమాలతో కార్డ్స్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు, దళిత బహుజన సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒకమూడి ప్రసాద్ అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వ ర్యంలో సోమవారం పీడబ్ల్యూడీ కాలనీలో జరిగిన బాలబాట ఆర్గనైజర్ల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలకు దళిత పేద వర్గాలను పోటీ పరీక్షలకు సిద్ధం చేసి, వాళ్లకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించటంలో కార్డ్స్ సంస్థ కృషి అభినందనీయ మని అన్నారు. అనంతరం బాలబాట డీఓలకు 25 మందికి రెండవ నెల ప్రొవిజన్స్ పంపిణీ చేశారు. 200 వందల కుటుంబాలకు 10 రకాల కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ పాల్గొన్నారు.

ఓడీఎఫ్ సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఈవోపీఆర్డి రవికుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెం ట్‌కు, వెల్ఫేర్ అసిస్టెంట్స్‌కు, మహిళా పోలీసులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి పాల్గొని ఓడిఎఫ్ ప్లస్ సర్వేను పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మొదలుపెట్టి త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయిస్తూ ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్సు కోఆర్డినేటర్ కంచర సుబ్బరామయ్య పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే అమృతం

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు జరిగింది. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని, బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు పదార్థాలు, పిండిపదార్థాలు, ప్రోటీన్లు, విటమిన్లు వంటి పోషకాలాన్ని తల్లిపాలలో సమతూకంలో ఉంటాయని తెలిపారు. కాన్పు తర్వాత మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవని తొలి టీకా లాంటివని అన్నారు. ఇందులో ఉండే ఇమ్యునో గ్లోబులిన్లు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి రవికుమార్, సూపర్వైజర్లు విన్యాసమ్మ, శివనాగలక్ష్మి, నాగరాజు కుమారి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అడ్వయిజరీ సమావేశం నిర్వహించాలి

విశాలాంధ్ర-తెనాలి : ట్రాఫిక్ అడ్వయిజరీ సమావేశాన్ని ప్రతి నెలా జరుపవలసి ఉందని, కానీ అది నిర్వహించడం లేదని వెంటనే నిర్వహించాలని ది తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం తెనాలి సబ్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ ట్రాఫిక్ అడ్వయిజరీ సమావేశం రెండున్నర సంవత్సరాల క్రితం జరిగిందని, నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరపాల్సిఉందన్నారు. ఈ కమిటీలో తెనాలి ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డీఎస్పీ, పోలీసు అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్, ఆర్టీఓ వారు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తెనాలిలో తీవ్రతరంగా ఉందని, వాహనాలు వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సబ్ కలెక్టర్ వెంటనే ట్రాఫిక్ అడ్వయిజరీ సమావేశం నిర్వహించి సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి సంస్థ అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు, కార్యదర్శులు నారాయణ, కమల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కమిషనర్‌ను కలిసిన మన్నేపల్లి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలోని బ్రాడీపేటలోని పలు సమస్యలుపై నగర కమిషనర్ హరికృష్ణను టీడీపీ నాయకులు మన్నేపల్లి హనుమంతరావు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా బ్రాడీపేటలోని గత ఐదు సంవత్సరాలుగా తిష్టవేసిన పలు సమస్యలను హనుమంతరావు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన కమిషనర్ సమస్యలపై వాకబు చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రజక వృత్తిదారుల సంఘం తాడేపల్లి మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సమావేశం సోమవారం తాడేపల్లి చాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్లో ఉండవల్లి పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు, తాడేపల్లి మంగళగిరి సంఘం కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ రజకుల సమస్యలకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపాలని అన్నారు. రజక వృత్తిదారులుగా ఉన్నటువంటి అనేక మంది వృత్తికి సంబంధించిన అధునాతన యంత్రాలు లేక పాత పద్ధతిలోనే వృత్తి కొనసాగిస్తూ కుటుంబాన్ని చాలీ చాలని ఆదాయముతో నెట్టుకొనిపోతున్నారని అన్నారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల తదితర ప్రాంతాల్లో సొంత ఇల్లు లేక అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. మారుదాటి సుబ్బారావు. కొండాయగుంట యానాదిరావు, తాడేపల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.